మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

45 వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శనివారం 14-05-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 202 పేజీలు : 08 వెల : 1 రూపాయి

జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు

- పేదలను ఆదుకునేందుకు 32 పథకాలు - మంచి జరిగితే రాబందులకు నచ్చదు
- మత్స్యకారులకు రూ.109 కోట్లు జమ

మురమళ్లలో నిర్వహించిన మత్స్యకార భరోసా - ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మురమళ్ల: మురమళ్లలో నిర్వహించిన మత్స్యకారభరోసా బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమచేశారు. ఈ ఏడాది వైఎస్సార్ మత్స్యకార భరోసా (వేట నిషేధ భృతి) కింద అర్హులైన 1,08,755 కుటుంబాలకు సీఎం రూ.109 కోట్లు జమ చేశారు.దీంతో పాటు ఓఎన్జీసీ పైపులైన్ కారణంగా జీవనోపాధి కోల్పోయిన కోనసీమ, కాకినాడ జిల్లాలకు చెందిన మరో 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు మరో రూ.108 కోట్లు జమ చేశారు. (గతంలో 14,824 బాధిత మత్స్యకార కుటుంబాలకు రూ.70.04 కోట్ల పరిహారం అందించారు) వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద గంగపుత్రులకు నాలుగేళ్లలో రూ.418.08 కోట్లు లబ్ధి కలిగింది. టీడీపీ ఐదేళ్ల హయాంలో ఈ సాయం కేవలం రూ.104.62 కోట్లు మాత్రమే.

జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు: సీఎం జగన్

మన ప్రభుత్వం వచ్చాక డీజిల్‌పై సబ్సిడీ రూ.6 నుంచి రూ.9కి పెంచాం. స్మార్ట్ కార్డులు జారీ చేసి డీజిల్ కొనేటప్పుడే సబ్సిడీ సొమ్ము మినహాయింపునిస్తున్నాం. వేటకు వెళ్లి మత్స్యకారుడు ప్రమాదవశాత్తు చనిపోతే వచ్చే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం. మత్స్యకారులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. కొత్తగా 9 ఫిషింగ్ హార్బర్లు, 4 ఫిషింగ్ ల్యాండింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. మత్స్యకారుల జీవన ప్రమాణాలు

తరువాయి 2లో..

ఢిల్లీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావలసినదిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వీ రమణ ఆహ్వానపత్రాన్ని అందిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

ఏపీ సీఎస్ సమీర్‌శర్మ పదవీకాలం పొడిగింపు



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ పదవీ కాలం పొడిగించింది కేంద్రం. మరో 6 నెలలు పొడిగిస్తున్నట్లు శుక్రవారం పేర్కొంది. దీంతో సీఎస్ సమీర్ శర్మ మరో 6 నెలల పాటు.. అంటే నవంబరు 30వ తేదీ వరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉంటారు. ఈ మేరకు సీఎస్ పదవీకాలం పెంపుపై ఉత్తర్వులు విడుదల చేసింది డీవోపీటీ గతంలో 6 నెలల పాటు సమీర్ శర్మ కి సర్వీస్ పొడిగించించింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడు మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ అనుమతి ఇచ్చింది. ఏపీలో మొదటి సారి ఆరు నెలలకు మించి పొడిగింపు పొందిన అధికారిగా సీఎస్ సమీర్ శర్మ గుర్తింపు దక్కించుకున్నారు. గతంలో యూపీ, బీహార్ సీఎస్ లకు మాత్రమే ఇలాంటి అవకాశం ఇచ్చింది కేంద్రం.

నారాయణ బెయిల్ రద్దు చేయాలంటూ చిత్తూరు పోలీసుల పిటిషన్

చిత్తూరు: మాజీ మంత్రి నారాయణ బెయిల్‌ను రద్దు చేయాలంటూ పోలీసులు చిత్తూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ఈనెల 10న నారాయణను చిత్తూరు పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను చిత్తూరు తీసుకెళ్లి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అదే రోజు బెయిల్ పిటిషన్‌ను నారాయణ తరపు న్యాయవాదులు దాఖలు చేయగా..

తరువాయి 2లో..

ముక్తి పథం.. బ్రహ్మ రథం

- అంగరంగ వైభవంగా బ్రహ్మంగారి రథోత్సవం
- ప్రత్యేక పూజలు చేసిన దివంగత మఠాధిపతి కుమారులు

బ్రహ్మంగారిమఠం(అన్నమయ్య జిల్లా): పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాల్లో భాగంగా బ్రహ్మంగారు, గోవిందమాంబల రథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. సాయంత్రం

తరువాయి 2లో..

భారత్ కీలక నిర్ణయం.. రష్యాకు మరో షాక్

న్యూఢిల్లీ : ఉక్రెయిన్‌లో రష్యా దాడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆక్రమణ లపర్వం జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో మూసివేసిన భారత రాయబార కార్యాలయాన్ని ఈనెల 17వ తేదీ నుంచి తిరిగి ఓపెన్ చేయనున్నట్టు కేంద్ర విదేశాంగ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌పై రష్యా భయంకరమైన బాంబు దాడుల నేపథ్యంలో కీవ్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయాన్ని పోలాండ్‌కు తరలించారు.

మార్చి 13వ తేదీ నుండి పోలాండ్‌లోని వార్సా నుంచి తాత్కాలికంగా భారత రాయబార కార్యాలయం సేవలను కొనసాగించారు. అక్కడి నుంచి ఉక్రెయిన్ నుంచి స్వదేశానికి భారతీయులను తరలించారు. మరోవైపు.. ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమైన రష్యా దాడుల్లో ఉక్రెయిన్ తీవ్రంగా నష్టపోయింది. ఆస్తి నష్టం, ప్రాణా నష్టంతో ఉక్రె యిన్ విలవిలాడుతోంది. ఇక, రష్యాపై ఆంక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జపాన్ అతిపెద్ద ఎనర్జీ కార్పొరేషన్ ఈఎన్ఈవోఎస్ (ENEOS) రష్యకు చమురు కొనుగోలును నిలిపివేసింది.

కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

పార్టీ నేతలకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పిలుపు

ఉదయ్‌పూర్ : రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ నవ సంకల్ప్ చింతన్ శిబిరం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నేతలంతా సమాలోచనలు చేస్తున్నారు. నవ సంకల్ప్ పేరిట పార్టీ ప్రక్షాళన, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలంటూ

తరువాయి 6లో..

వై.యస్.ఆర్ మత్స్యకార భరోసా జమ చేసిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి

ఒక్కో లబ్ధిదారునికి 10 వేలు, జిల్లాలో మొత్తం రూ.11,33,40,000 జీవనభృతి పంపిణీ



వార్త 2లో...

Star Facilities with Economic Price @999/-

Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand

9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

మురికివాడలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగర మురికివాడలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5, 56వ వార్డు పరిధిలో రాజీవ్ కోలనీ, ముత్యమాంబ కోలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మురికివాడలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి తడి-పొడి మరియు ప్రమాదకరమైన చెత్తపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చెత్త బుట్టలు కోలనీ వాసులందరికీ పంపిణీ చేశారా అని ఆరా తీసి, చెత్తను వేరు వేరుగా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. చెత్త తరలించే వాహనం నిర్ణయిత సమయానికే కొలనీలోని చెత్తను సేకరించాలని, ప్రతి చెత్త తరలించే వాహనంలో రూట్ మ్యాప్, లాగ్ బుక్ విధిగా డ్రైవర్ వద్ద వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం రాజీవ్ కోలనీలో, ముత్యమాంబ కొలనీలో నిర్మిస్తున్న 336 "టిడ్కో" గృహాలను పరిశీలించారు. నిర్మాణం దాదాపు పూర్తి అయినందున ఆ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని, ఆ గృహాలకు రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, ఎసిపి అరుణ వల్లి, సెక్రటరి ఫణిరాం, కార్యనిర్వాహక ఇంజినీరు రత్నాల రాజు, ఎపిడి పద్మావతి, శానిటరీ సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గీతం దంత వైద్య విద్యార్థుల రక్త దానం

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : అత్యవసర పరిస్థితులలో ఉన్నవారిని ఆదుకునేందు కుగాను గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి వైద్య విద్యార్థులు జాతీయ సేవా పదకం (ఎస్ఎస్ఎస్) వలంటీర్లుగా శుక్రవారం స్వచ్ఛంద రక్త దానం చేసారు. దాదాపు 35 మంది దంత వైద్య విద్యార్థులు గీతం ఆస్పత్రి ఆవరణంలోని రక్తనిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని అందించారు. గీతం రక్త నిధి ఇన్‌ఛార్జి ప్రొఫెసర్ అంజు చౌదరి మాట్లాడూతూ అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రాణాలు నిలపడానికి స్వచ్ఛంద రక్తదానం ఉపయోగపడు తుందన్నారు. దంత వైద్య విద్యార్థులు సామాజిక బాద్యతగా స్వచ్ఛంద రక్త దానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యభూషణ్, డాక్టర్ బి.నవీన్, డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గీతం దంత వైద్య కళాశాల సామాజిక దంత వైద్య విభాగం ఆధ్వర్యంలో స్థానిక చినవాల్తేరులోని ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత వైద్య శిభింరలో పాల్గొన్నట్లు కో ఆర్డినేటర్ కె.ముత్యాల నాయుడు తెలిపారు.

బాధ్యతతో నర్సింగ్ వృత్తి నిర్వహణ

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : నర్సింగ్ సేవలను బాధ్యతగా నిర్వహించడం ద్వారా వృత్తి నైపుణ్యం పెరగడంతో పాటు సామాజికంగా గుర్తింపు లభిస్తుందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను నర్సింగ్ వృత్తిలో ఉన్న వారు ఆదర్శంగా తీసుకోవాలని, బాధ్యతలతో పాటు హక్కులను తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అర్చన మోరే, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.మాలతీ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విశాఖలో త్వరలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సమాఖ్య ఏర్పాటు !

పెందుర్తి (విజయభాను న్యూస్): బ్రాహ్మణ సంక్షేమం కోసం అలాగే ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి చెందేం దుకు ప్రత్యేక ప్రణాళికతోఆంధ్రరాష్ట్రంలో నూతన "బ్రాహ్మణ సమాఖ్య" ఏర్పాటు చేయనున్నట్లు బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధి వడ్డాది ఉదయ కుమార్ శుక్రవారం మీడియాకుతెలియజేశారు ఈ సందర్భంగా ఉదయ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలోబ్రాహ్మణులు ఎంతో వెనుకబడి ఉన్నారని వారిపట్ల ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, బ్రాహ్మణ సంఘాలు కూడా ఉదాసీనంగావ్యవహరించడంతో బ్రాహ్మణుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రభుత్వాలు మారినా బ్రాహ్మణ మనుగడ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బ్రాహ్మణుల కోసం నూతన ఒరవడితో విశాఖలో త్వరలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సమాఖ్య ఏర్పాటు చేయనున్నట్లు ఉదయ కుమార్ తెలిపారు. బ్రాహ్మణ సమాఖ్య పేరు బ్రాహ్మణ సమాఖ్య విధి విధానాలు, సమైక్య చేపట్టే కార్యక్రమాలుకొద్దిరోజుల్లోనే తెలియజేస్తామని ఉదయకుమార్ వివరించారు.విశాఖలో వేలాదిమందిబ్రాహ్మణుల టు బ్రాహ్మణ పెద్దలతో సమావేశంనిర్వహించనున్నట్లు మీడియాకు తెలియజేశారు.

వాసుపల్లి ప్రజాదర్బార్ కు విశేష స్పందన

పూర్ణామార్కెట్ (విజయభాను న్యూస్): విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 36వార్డ్ ఏ.వి.ఎన్ కాలేజ్ దగ్గరలో జామియా మసీదు వద్ద విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజాదర్బార్ లో అనేక మంది ప్రజలు విచ్చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజాదర్బార్ కి ప్రజలు విశేష ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా కొన్ని కారణాల వల్ల ఇళ్ల పట్టాలు రానివారికి రెండవ దఫా లో హౌస్ సైట్స్ మంజూరు చేయాలని వినతి, పెన్షన్స్ కొరకు, పాడైన రోడ్లు, కాలువలు పునఃనిర్మాణం కొరకు, అంగనవాడి భవనాలు పునరుద్ధరణ కొరకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, వైస్సార్సీపీ వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు కాకి పద్మ, డేవిడ్ రాజు, వైస్సార్సీపీ స్టేట్ నాయకులు, ఆదివిష్ణు, మాదాబతుల రమేష్, కోరాడ సురేష్, ఎస్ కె ఏం ఎల్ ట్రస్టీ మీసాల అశోక్ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి ప్రభాకర్, దసమంతుల చిన్ని, కడియం ప్రసాద్, కుందేటి సుధాకర్, రమణమ్మ, ముస్లిం లీడర్స్ నౌషాద్, రఫీ, వాసుపల్లి ఫాలోవర్స్ బొడ్డేటి కిషోర్, రమణి, రామరాజు, సుధా, సాగర్, వాసు, సారిపల్లి, కార్యకర్తలు, అనేక మంది ప్రజలు హాజరయ్యారు.

మరియు ప్రభుత్వ అధికారులు హౌసింగ్ , APD 4, ICDS , జీవీఎంసీ వాటర్ సప్లై, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యుజీడీ, సివిల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు హాజరై ఎమ్మెల్యే సమక్షంలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు

పెరిగేలా చర్యలు చేపడుతున్నామని సీఎం జగన్ అన్నారు.

పేదలను ఆదుకునేందుకు 32 పథకాలు

"ఈ ప్రాంతంలోనే మల్లాది సత్య లింగన్ నాయకర్ అనే ఒక మహానుభావుడు పుట్టాడు. ఆయన కూడా ఒక మత్స్యకారుడు. ఆ రోజుల్లో తాను చదువుకోలేకపోయాడు. సముద్రమంత కష్టాల్లో తన జీవితాన్ని ప్రారంభించి, అదే సముద్రాన్ని దాటి బర్మాకు చేరుకున్నారు. అక్కడ ఒక కూలీగా జీవితాన్ని ప్రారంభించి, అత్యంత ధనవంతుడిగా ఎదిగారు. తన సొంత గడ్డ మీద మమకారంతో ఇక్కడ భూములు కొని, ఈ ప్రాంతంలో మంచి జరగాలని ఒక ట్రస్టు పెట్టారు. ఆ ట్రస్టు ద్వారా దాదాపు 110 సంవత్సరాలుగా ఎన్నో వేలమంది పేదలకు మంచి చేస్తున్నారు. ఒక మంచి కార్యక్రమం జరిగిందంటే ఎంతోమందికి మేలు జరుగుతుంది. అటువంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలి. దాని నుంచి ఇంకా మంచి చేయాలని ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పేదరికం వల్ల ఎవరూ ఇబ్బంది పడకూడదు. పేదలకు మనం ఉన్నామన్న భరోసా ఇవ్వాలి. ప్రభుత్వం మంచి చేసిందని చెప్పుకోవాలి. అలా లేనప్పుడు మంచి చేశామని చెప్పుకొనే అర్హత ఆ ప్రభుత్వానికి ఉండదు. పేదలకు అండగా ఉండేందుకు దాదాపు 32 పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మనది అని సగర్వంగా చెబుతున్నా"

ఏడాదికి రూ.109 కోట్లు ఇస్తున్నాం

"పాదయాత్ర సమయంలో మత్స్యకార కుటుంబాల సమస్యలు నేను విన్నాను. అలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు నేను ఉన్నాను. అందుకే రూ.109కోట్లను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నాం. రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలోనూ మరే ప్రభుత్వం ఇంత గొప్ప సాయం అందించలేదు. ఓఎన్‌జీసీ పైప్‌లైన్ డ్రిల్లింగ్ చేస్తున్న సమయంలో 68 గ్రామాల్లో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు నెలకు రూ.11,500 చొప్పున నాలుగు నెలల పాటు అందిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితే వస్తే, వాళ్లు కనీసం పట్టించుకోలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిధులు విడుదల చేశాం. చంద్రబాబు మొత్తం హయాంలో కేవలం రూ.104కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు ఏడాదికి రూ.109 కోట్లు ఇస్తున్నాం. మత్స్యకారులకు రాయితీతో డీజిల్ అందిస్తున్నాం"

మంచి చేశామని చెప్పే ధైర్యం ఎవరికీ లేదు!

"ప్రభుత్వ పథకాల ద్వారా రూ.లక్షా 40వేల కోట్లు పేదలకు అందించాం. ప్రజలకు మంచి చేశామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదు. 'మా చంద్రబాబు మంచి చేశాడు' అని చెప్పే ధైర్యం ఆ దత్తపుత్రుడికి కూడా లేదు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 95శాతం అమలు చేశాం. నిజాయతీ, నిబద్ధతతో మీరు గెలిపించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు మీ వద్దకే వస్తున్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని చూసి ఆ దుష్ట చతుష్టయం జీర్ణించుకోలేకపోతోంది. ఈర్ష్య పుట్టుకొస్తోంది. ఆరోగ్యం బాగోలేకపోతే ఆరోగ్యశ్రీ ద్వారా జగన్ అన్న వైద్యం చేయిస్తాడు కానీ, ఈర్ష్య, కడుపుమంటకు వైద్యం దేవుడు మాత్రమే చేస్తాడు. పరీక్ష పేపర్లు వీళ్లే లీక్ చేయిస్తారు. లీక్ చేసిన వ్యక్తిని సమర్థించే ప్రతిపక్షాన్ని మీరు ఎక్కడైనా చూశారా? గత ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉంటూ ఉద్యోగులకు మంచి చేయాల్సింది పోయి, ఈఎస్ఐలో పౌడర్లు, స్నో, మందులు, టూత్‌పేస్ట్‌ల పేరిట డబ్బులు కొట్టేసిన ప్రతిపక్షాన్ని మీరెప్పుడైనా చూశారా? కొడుక్కి అబద్ధాలు, మోసాల్లో శిక్షణ ఇస్తున్న చంద్రబాబులాంటి తండ్రిని మీరెక్కడైనా చూశారా? మంత్రిగా పనిచేసి, మంగళగిరిలో ఓడిపోయిన సొంత పుత్రుడు ఒకరు.. రెండు చోట్ల పోటీ చేసి, ఎక్కడా కూడా గెలవని దత్తపుత్రుడు ఇంకొకరు. 40ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకొనే రాజకీయనాయకుడు ఇలాంటి వారిని నమ్ముకుంటున్నారు. రాజకీయ నాయకుడు ప్రజలను నమ్ముకుంటారు. కానీ, వాళ్లను నమ్ముకుండా సొంతపుత్రుడు, దత్తపుత్రుడును నమ్ముకుంటున్న వ్యక్తిని చూశారా? జగన్ ప్రభుత్వంలో మంచి జరుగుతుంటే రాబందులు చూసి తట్టుకోలేకపోతున్నాయి. అలాంటి వారిని ఏమనాలి? రాష్ట్ర ద్రోహులు అందామా.. దేశ ద్రోహులు అందామా? 27ఏళ్లు చంద్రబాబు అనే పెద్ద మనిషి కుప్పంకు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఏనాడూ అక్కడ ఇల్లు కట్టుకోవాలన్న ఆలోచన లేదు. ఈ రోజు మీ జగన్ మూడేళ్ల పరిపాలన చూసి, కుప్పంకు పరిగెత్తి ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. గత ప్రభుత్వానికీ, ఈ ప్రభుత్వానికీ తేడా ప్రజలే గమనించాలి" అని సీఎం జగన్ అన్నారు.

ముక్తి పథం.. బ్రహ్మ రథం

5 గంటలకు మఠం పెద్దాచార్యులు భద్రయ్య ఆధ్వర్యంలో రథం ప్రారంభానికి సిద్ధమైంది. ముందుగా రథం నిర్మాణ ఉభయ దాతలకు సన్మానం చేశారు. అనంతరం దివంగత మఠాధిపతి పెద్దకుమారుడు వెంకటాద్రిస్వామి దంపతులతోపాటు ఆయన తమ్ముళ్ల, రెండవ భార్య కుమారులు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు స్థానిక మఠం మేనేజర్ ఈశ్వరాచారితో కలిసి రథం వద్దకు చేరుకోగానే ఆలయ పూజారులు పూజలు చేశారు.అనంతరం గోవింద నామ స్మరణతో భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ వెంకటరమణ, జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మఠం పరిపాలన ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, ఈశ్వరీదేవిమఠం పీఠాధిపతి వీరశివకుమారస్వామి పాల్గొన్నారు.

కిక్కిరిసిన భక్తజనం

వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల రథోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్రహ్మంగారు, గోవిందమాంబలను కళ్లారా చూసి తరించారు. వర్షం వస్తున్నా లెక్క చేయకుండా రథోత్సవాన్ని తిలకించేందుకు గురువారం మధ్యాహ్నం నుంచి భక్తులు వేచి ఉండడమేగాకుండా రథోత్సవం ముగిసేంత వరకు ఉన్నారు.

రథోత్సవ శుభ్రత బాధ్యత లింగాలదిన్నెపల్లె భక్తులదే

ఆరాధన మహోత్సవాల్లో భాగంగా బ్రహ్మరథోత్సవ శుభ్రత బాధ్యతను మండలంలోని లింగాలదిన్నెపల్లె భక్తుడు ఎల్.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన భక్తులు మూడు రోజుల పాటు చేపట్టారు. గురువారం రథోత్సవం రోజు కూడా కీలకంగా వ్యవహరించారు. రాత్రి గజవాహనోత్సవంలో బ్రహ్మంగారు, గోవిందమాంబలు పురవీధుల్లో తిరిగారు.

భారీ పోలీసు బందోబస్తు: మైదుకూరు డీఎస్పీ మురళీదర్‌గౌడ్, రూరల్ సీఐ నరేంద్రరెడ్డిల ఆధ్యర్యంలో ఎస్ఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో జిల్లా నుంచి సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్‌సీలతోపాటు 400 మంది పోలీసులు, హోంగార్డులు, మహిళా పోలీసులు బందోబస్తు విధులు నిర్వహించారు.

వై.యస్.ఆర్ మత్స్యకార భరోసా జమ చేసిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఒక్కో లబ్ధిదారునికి 10 వేలు, జిల్లాలో మొత్తం రూ.11,33,40,000 జీవనభృతి పంపిణీ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నగదు జమచేశారు. వేట నిషేధం అమలులో ప్రభావితం కాబడిన కుటుంబాలకు శుక్రవారం కోనసీమ జిల్లా మురమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి 2022-23 ఏడాదికి సంబంధించి నాలుగో విడత వై.యస్.ఆర్ మత్స్యకార భరోసా ఆర్థిక సహాయం క్రింద ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయలు సంబంధిత మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా మత్యకారులైన బి.ధనరాజు, కె.అప్పన లు మాట్లాడుతూ వేట నిషేధ సమయం లో ప్రభుత్వం వై.ఎస్.ఆర్ మత్స్యకార భరోసా క్రింద 10 వేల రూపాయలను అందించడం వల్ల మా ఆర్థిక కష్టాలు తీరుతాయని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలక్టర్ డా. ఎ. మల్లికార్జున, శాశన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్, ఎమ్.ఎల్.సి లు పి.వి.ఎన్ మాధవ్, వరుదు కళ్యాణి, డిప్యూటి డైరెక్టర్(ఫిషరీస్) గోవింద రావు, ఫిషరీస్ వెల్ఫేర్ యండ్ డెవలప్మెంట్ డైరక్టర్ పి.విజయ చంద్ర, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు. తదుపరి జిల్లా కలక్టర్ జిల్లాలో మత్స్యకార భరోసా క్రింద 11,33,40,000/- ల రూపాయల చెక్కును మత్స్యకారులకు అందజేశారు.

నారాయణ బెయిల్ రద్దు చేయాలంటూ చిత్తూరు పోలీసుల పిటిషన్

అర్ధరాత్రి 1.30 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. 2014లోనే నారాయణ విద్యాసంస్థల ఛైర్మన్ పదవికి నారాయణ రాజీనామా చేసినట్లు ఆయన తరఫున న్యాయవాదులు న్యాయమూర్తి సులోచనారాణికి ఆధారాలు చూపించారు. దీంతో ఆ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి.. నారాయణకు బెయిల్ మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చిత్తూరు పోలీసుల తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ.. నారాయణ బెయిల్‌ను రద్దు చేయాలని కోరారు.

2024లో వైసీపీ గద్దె దిగడం ఖాయం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చిదరించుకుంటున్న ప్రజలు

- మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రానున్న 2024లో వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం గద్దె దించడం ఖాయమని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న వైసిపి నాయకత్వాన్ని తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని కాశీపురం గ్రామంలో శుక్రవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. మూడేళ్ల పాలనలో ఏం సాధించారని గడపగడపకు తిరుగుతున్నాడని ప్రశ్నించారు. మీరిచ్చే నవరత్నాలు గొప్పవి అయితే ప్రజలు ఎందుకు తిరుగుబాటు చేస్తారని ఎద్దేవా చేశారు. పథకాల పేరుతో పైసలిచ్చి కాగితాలను లాగు కుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు బాదుడే బాదుడు,సిఎం డౌన్ డౌన్ అంటూ ప్రజల్లోకి వెళ్తున్న చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బాదుడే బాదుడు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. త్వరలో అనైక్యత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ఆయన దుయ్యబట్టారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని సొంత పార్టీ ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును అయోమయంలోకి నెట్టిన సీఎం జగన్మోహన్ రెడ్డికి మరో శ్రీలంక దుర్ఘటన చవిచూడాల్సి వస్తుందని అన్నారు. నియోజక వర్గానికి చెందిన మంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని కలగట్ల - వేచలం గ్రామానికి చెందిన వంతెన పూర్తి చేయడానికి టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేసి ఆరు నెలలు కావస్తున్నా కనీసం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. దీనిపై తక్షణమే స్పందించి వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రభుత్వం మెడలు వంచి పనులు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ వరలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు వై కరుణాకర్ రావు, రాంపూరి, శ్రీ రామ్మూర్తి, సింహాచలం నాయుడు, అక్కు తాత, గొర్లె దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఫాల్గుణ పరామర్శ

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) మండలం లోని కొత్తభల్లు గూడా పంచాయతీ జనంగూడా గ్రామం లో మారు పేరుగా, మనత్వానికి నిదర్శ నంగా ఉంటూ, అరకు నియోజకవర్గ ప్రజల ఇళ్లల్లో నెలకొంటున్న విషాద క్షణాల్లో వారికి కొండంత అండగా నిలబడుతున్నా గిరిజన నేత అరకు ఎమ్మెల్యే. పాల్గుణ. జనం గుడా గ్రామానికి చెందిన కాశీపట్నం జీసీసీ బ్రాంచ్ మేనేజర్ పొద్దు కృపానందం తల్లి.పొద్దు సరోజినమ్మ వృద్ధాప్య వయో భారంతో వారి స్వగృహమందు మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హుటాహుటిన జనంగుడ గ్రామానికి వెళ్లి, ముందుగా మృతురాలి పార్థివ దేహానికి నమస్కరించి నివాళులర్పించారు అనంతరం మాతృ వియోగంతో బాధాతప్తులైన పొద్దు కృపానందంతో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో , వైస్ ఎంపీపీ: కిల్లో రామన్న, ఎంపీటీసీ స్వాభి రాంచందర్, పీఏసీఎస్ చైర్మన్: బూర్జ హస్తిన కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్మ జ్జి గురు, సర్పంచ్: పీ.బి జ్యోతి, సీనియర్ నాయకులు: లిమండ్యకేడ్డి బాలరాజు, స్వాభి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

మోదకొండమ్మ జాతరకు 16 ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు

అల్లూరి జిల్లా ఆర్టీసీ డిఎం రోణంకి ఆర్.కె.నాయుడు

అల్లూరిజిల్లా. (విజయభాను)పాడేరు : అల్లూరి సీతారామ రాజు పాడేరు జిల్లా పాడేరులో ఈ నెల 15,16,17,తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహించానున్న జాతర మహోత్స వాలకు రాష్ట్రా నలు మూలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తి వస్తున్న నేపథ్యంలో భక్తులకు రవాణాలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు వీలుగా పాడేరు ఆర్టిసి డిపో లో ఉన్న బస్సులతో పాటు అదనంగా విశాఖపట్నం జిల్లా నుండి 16 బస్సులు తెప్పిస్తున్నా మని అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా ఆర్టీసి డిపో డిఎం.రోణంకి.ఆర్. కె.నాయుడు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ...16 బస్సులో చోడవరం 4,చింతపల్లి 4,అరకు 4,ముంచింగ్ పుట్టు 4,చొప్పున నడపనునమని తెలిపారు. కాగా. విశాఖ నుండి నక్కలపుట్ వరకే పరిమితం కావడంతో అక్కడ నుంచి కాంప్లెక్స్ వరకు రావడానికి వయా తుంపడ మీదుగా ఆడారిమెట్ట చింతలవిది ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకొంటరని అన్నారు.చింతపల్లి వైపు నుంచి వస్తున్నా బస్సులు గొందురు వరకే పరిమితం కానుందని అన్నారు. అరకు, ముంచింగ్ పుట్టు వైపు నుంచి వస్తున్న బస్సులు మాత్రమే నేరుగా కాంప్లెక్స్ వరకు రావడానికి పోలీసులు అనుమతి ఇచ్చారని తెలిపారు.

కావున రాష్ట్రానలు మూలాల నుండి తరలి వస్తున్నా యవన్మంది భక్తులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాకు రావాల్సింది నేరుగా వస్తుంది మహిళలు

గడప గడపకార్యక్రమంలో మన పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

అల్లూరిజిల్లా. (విజయభాను) పాడేరు. : ముఖ్యమంత్రి ఇచ్చినా హామీ లు ఇచ్చాడమ్మా,పింఛన్లు సకా లంలో అందుతుందని,మళ్లీ ఆయనే రావాలి....మాకు మీరే ఎమ్మెల్యే అవ్వాలి ...అంటూ ఓవృద్ధురాలు చాలా భావోద్వేగంతో చెప్పారు... పాడేరు శాసన సభ్యులు శ్రీమతి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గారు శుక్రవారం గడప గడపకార్యక్రమంలో భాగంగా పాడేరు మండలంలోని చింతల వీధి గ్రామ సచివాలయం పరి ధిలో నిర్వహించారు. ఎమ్మెల్యే వెళ్లిన ప్రతి చోటా విశేష స్పందన లభిస్తుంది. ఇంటింటికీ వెళ్లిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పథకాలు గూర్చి వివరించారు. ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్నవారితో మాట్లాడారు. ప్రభుత్వం పథకాలు అందని వారి వివరాలను వాలంటీర్లతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఒక చోట తాగునీటి సమస్య ఉందని అక్కడ మహిళు ఎమ్మెల్యేదృష్టికి తీసుకొచ్చారు. కలుగజేసు కొంటు. ఐటీడీఏ పీవో, కలెక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

యుహెచ్‌యస్ఎన్‌సి కమిటీ సమావేశం

పరవాడ, (విజయభాను న్యూస్) : జివిఎంసి 79 వ వార్డు పరిధి అగనంపూడి,కె ఎస్ ఎన్ రెడ్డి నగర్ లో గల అంగన్వాడి సెంటర్ లో ప్రశాంతినగర్ సచివాలయం పరిధి యు హెచ్ యస్ ఎన్ సి కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ చైర్మన్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని అందరూ పరిసరాల పరిశు భ్రత పాటించాలని, ఏ ఎన్ ఎం. ఆశావర్క ర్లు,మరియు అంగన్వాడీ టీచర్లు సూచనలు పాటించి, మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని, సమయానికి టీకాలు వేయించుకోవాలని, ఎండల తీవ్రత కు అనుకూలంగా మంచినీళ్లు ,ఒ ఆర్ యస్ ఎక్కువగా తీసుకోవాలని ,ఆయన సూచించారు, ఎటువంటి ఇబ్బందులు వున్న తమను సంప్రదించాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గర్భిణీ స్త్రీలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

ఉత్తరాంధ్ర తెలుగు యువత విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి

సబ్బవరం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర తెలుగుయువత విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి అని అనకాపల్లి పార్లమెంటరీ పెందుర్తి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిబివిఎస్ఎన్ రాజు శుక్ర వారం విలేకరులకు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విశాఖజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యా లయం నందు జరిగే ఉత్తరాంధ్ర తెలుగు యువత విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాష్ట్ర కమిటీ తెలుగు యువత నాయకులు హాజరు అవు తున్నారు.

ఈ కార్య క్రమంలో అనకాపల్లి, విశాఖపట్నం, అరకు, విజయనగరం, శ్రీకాకుళం పార్లమెంటరీ కమి టీల పరిధిలో గల తెలుగుయువత నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయ వంతం చేయాలని...

అనకాపల్లి పార్లమెంటరీ కమిటీ తెలుగుయువత అధ్యక్షుడు,పి బి వి ఎస్ ఎన్ రాజు తెలిపారు.

మభ్యపెట్టడానికే గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం

టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్

భీమునిపట్నం(విజయభాను న్యూస్) :ప్రజలను మభ్య పెట్టడానికే గడపగడపకు వై సీ పీ ప్రభుత్వం కార్యక్రమం చేస్తున్నారని టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ అన్నారు. గడపగడపకు వచ్చిన వైకాపా నాయకులును ప్రజలను ఇళ్ళ స్థలాలు గురించి అడగమని కోరారు. 2020 లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత అర్హులైన వారికి ఇళ్లస్థలాలు ఇస్తామని వారి పేర్లతో హామీ పత్రాలు కరపత్రాలు మాదిరిగా పంచిపెట్టారనీ అన్నారు.పట్టాల పండుగ కార్యక్రమాన్ని ఆసరాగా తీసుకున్న స్థానిక నాయకులు హామీ పత్రాలు పొందిన ప్రతి ఒక్కరూ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ పార్టీకి, పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తేనే మీకు ఇళ్ల స్థలాలు వస్తాయని, లేకుంటే ఆ హామీ పత్రాల కు స్థలం రాకుండా చేస్తామని బెదిరించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారనీ తెలిపారు.

గెలిచిన ఏడాది తర్వాత హామీ పత్రాలు ఇచ్చిన వారిలో కొంతమందిని మాత్రమే అర్హులుగా ప్రకటిం చారనీ ఎన్ని కల ముందు అర్హు లు ఎన్నికల తరు వాత అనర్హులుగా ఎలా మారి పోయారనీ ఆవే దన వ్యక్తంచేశారు. హామీ పత్రాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టి డి పి తరపున డిమాండ్ చేస్తున్నామనీ అన్నారు.లబ్ధిదారుల ఫైనలిస్టు అంటూ చెబుతున్న అధికారులు ఆ జాబితాను బహి ర్గతం చేయడానికి ఎందుకు సంకోచిస్తున్నారనీ, ఇది ప్రైవేటు పథకమా, ప్రభుత్వ పథకమా అని ప్రశ్నించారు.

మధురవాడలో నూతనంగా డెంటల్ క్లినిక్ ఏర్పాటు

మధురవాడ (విజయ భాను న్యూస్) : ప్రపంచ వ్యాప్తంగా వైద్య సేవలు స్ఫూర్తి దాయకమని నగర మేయర్ గొలగానీ హరి వెంకట కుమారీ అన్నారు. జీవీఎంసి జోన్ 2 పరిధి 7వ వార్డు మిధిలపురి ఉడా కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీత డెంటల్ క్లినిక్ ను వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, వెంకట రావు తో కలిసి మేయర్ హరివెంకట కుమారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో క్రిమి సంహారక మందులతో కూడిన ఆహార పదార్థాలు తినటం వల్ల దంత సమస్యలు వస్తున్నాయన్నారు. కార్పొరేటర్ పిల్లా మంగమ్మ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబాలకు అత్యాధునిక సాంకేతిక నిపుణులు తో ఏర్పాటు చేసిన శ్రీత డెంటల్ క్లినిక్ అందిస్తున్న వైద్యాన్ని ప్రజలందరూ వినియోగిం చుకోవాలని పేర్కొన్నారు.

విశాఖలో త్వరలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సమాఖ్య ఏర్పాటు!

విశాఖపట్నం : బ్రాహ్మణ సంక్షేమం కోసం అలాగే ఆర్థిక, రాజ కీయ, సామాజిక అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణా ళికతో ఆంధ్రరాష్ట్రంలో నూతన "బ్రాహ్మణసమాఖ్య" ఏర్పాటు చేయనున్నట్లు బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధి వడ్డాది ఉదయ కుమార్ శుక్రవారం తెలియజేశారు.విశాఖలో వేలాది మంది బ్రాహ్మ ణుల టు బ్రాహ్మణ పెద్దలతో సమా వేశం నిర్వహించ నున్నట్లు మీడియాకు తెలియజేశారు.

విజయభాను సంపాదకీయం

సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసిం చేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

అసని తుపాన్ బాధితులను ఆదుకోండి

- సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం మరింత నష్టపోయింది
- రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు

విశాఖసిటీ (విజయభాను న్యూస్): అసని తుపాన్ వలన చనిపోయి,నష్టపోయిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు కోరారు.తుఫాన్ వలన దెబ్బతిన్న పండ్ల తోటలు,వరి,మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని అన్నారు.అసలే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం ఇప్పుడు తుఫాన్ తో మరింత కుదెలు అయిందని అన్నారు.పేద రైతులు,కౌలు రైతులు కోలుకోలేని దెబ్బ తిన్నారని,సముద్ర తీర ప్రాంతాలలో ఇల్లు కోల్పోయిన పేద ప్రజలకు పునరావాసం కేంద్రాలలో అన్ని రకాల సదుపాయలుతో ముఖ్యంగా ఆహార,వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు.నష్టపోయిన మత్సకార కుటుంబాలకు నగదు సహాయం అందించాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక బృందాలను పంపించి నష్ట అంచనా వేసి సహాయం అందించాలని,తక్షణమే ఉపశమన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.సీజన్ లతో నిమిత్తం లేకుండా నష్టపోతున్న రైతులను ముఖ్యమంత్రి భరోసా కల్పించాలని ఆయన కోరారు.శ్రీకాకుళం ఉద్దనం,కొనసీమ,నెల్లూరు,ప్రకాశం ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

వరుస తుఫాన్,ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతున్నారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రెవిన్యూ,వ్యవసాయ శాఖ అధికారులను కౌలు రైతులతో,రైతు ప్రతినిధులతో ఉమ్మడిగా పంట నష్టం అంచనా కమిటీ వేయాలని అన్నారు.కావున ముఖ్యమంత్రి నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు కోరారు.

చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ చంద్రంపాలెం జాతర గట్టు పై కొలువైవున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రీశుభకృత్ నామ సంవత్సరం వసంత ఋతువు వైశాఖ మాసం ద్వాదశి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించి, ప్రత్యేకంగా అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణంనాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, నాగోతి అప్పలరాజు, ముఖ్య సభ్యులు పోతిన పైడిరాజు, పిళ్లా సూరి పాత్రుడు పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎపిపిఎస్సి ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష

- 1977 మంది అభ్యర్థులు- పరీక్షా కేంద్రాలు వద్ద అవసరమైన ఏర్పాట్లు
- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

శ్రీకాకుళం : పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎపిపిఎస్సీ ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్ ఆన్ లైన్ లో నిర్వహించనున్న పరీక్షలు పై ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్ లైన్ పరీక్ష కు కావలసిన ఏర్పాట్లు చేయాలని కంప్యూటర్లు, ఇంటర్ నెట్ సమస్యలు తలెత్తకుండా చూడాలని చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ నుండి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. సమయం పాటించాలని తెలిపారు. గర్భిణులకు, విభిన్న ప్రతిభా వంతులకు గ్రౌండ్ ఫ్లోర్ లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు మొబైల్ ఫోన్లు వాడరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని అదనపు ఎస్పీ శ్రీనివాసరావును కోరారు.

సమన్వయం

యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

పంచాంగం

మాసం : వైశాఖ; తిథి: త్రయోదశి ప.1.25; చిత్ర ప.3.58; రా.వ. 9.23ల 10.56.

శనివారం 14-05-2022

a **మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారు లకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

b **వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

c **మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పి స్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

e **సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పు కోవాలనిపిస్తుంది.

f **కన్య** :కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

g **తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

i **ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరతా సహాయం ఆర్థిస్తారు.

j **మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

k **కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపా ధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

L **మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుం బీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

మహిమాన్వితం... శివగంగ ఆలయం

పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాక తీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తే శ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామే శ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికేశ్వరుడు, శ్రీమహా నందీశ్వరుడు, శ్రీఅమరావ తీశ్వరుడు, శ్రీకాశీ పతీ శ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మిం చడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

చరిత్రకు నిలువుటద్దం గడికోట

సంకీర్తన

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.

మహత్యం..త్రివృక్షం...:

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

ఆలయ చరిత్ర...

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబు తుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

పరవాడ (విజయభాను న్యూస్): పరవాడ మండలము వాడచీపురుపల్లి పరిధిలోగల పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని జెఎన్ పిసి డి3 ఎఇ శేషసాయి తెలిపారు. శుక్రవారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ ఊటగెడ్డ జంక్షన్ నుండి పోలిరెడ్డివానిపాలెం సబ్ స్టేషన్ వరకు 33కెవి విధ్యూత్ పోల్స్ వెయుటకోరకు ఉదయం 09 గంటలనుండి సాయంత్రం 05 గంటలవరకు వాడచీపురు పల్లి పంచా యితి ,నాయుడు పాలెం పంచా యితి, ముత్యాలమ్మపాలెం పంచాయితి, తిక్కవానిపాలెం పంచాయితి,దోసూరు పంచాయితి తథితర గ్రామాల్లో విధ్యుత్ సరపరా నిలిపివేయబడుతుంది అని ఏఇ శేషసాయి తెలిపారు. కావున వినియోగ దారులు అందరూ గమనించాలానీ ఈ సందర్భంగా అయన కోరారు.

శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్): భీమిలీ తగరపువలస రోడ్డు లో ఉన్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఈనెల 13 నుండి 18 వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఇందులో భాగంగా 13న సాయంత్రం 6 గంటల నుండి విశ్వక్సేన ఆరాధన రక్షా బంధన్ యాగశాల ప్రవేశం, 14 సాయంత్రం 5 గంటలకు శ్రీ కృష్ణ తులాభారం నిర్వహించనున్న ట్లు చెప్పారు. 15న నిత్య విశేషం హోమములు, అంతేకాకుండా 4 గంటలకు నిత్య ఆరాధన, విశేష హోమములు, శ్రీవారి చతుర్థ వార్షిక కళ్యాణ మహోత్సవం ఉంటాయన్నారు. 16న దొంగల దోపోత్సవం , 17న ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారికి పుణ్యస్త్రీలస్వహస్త్రాలతో సామూహిక సామూహిక కుంకుమార్చన,శ్రీ దాసాంజనేయ స్వామి వారికి హనుమాన్ ఛాలీసాతో పంచహారతి, మంగళ శాసనం ఉంటాయన్నారు.18న దేవాలయంలో అన్న కూటోత్సవం, సాయంత్రం శ్రీ పుష్పయాగం ఉంటాయని అన్నారు.

మాజీ రాజ్యసభ సభ్యులు, కళాబంధు టి.సుబ్బిరామిరెడ్డి శుక్రవారం విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ద్రోణంరాజు శ్రీవత్సవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సుబ్బిరామిరెడ్డి ద్రోణంరాజు కుటుంబం యొక్క యోగక్షేమాలు ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు, మాజీ టర్నర్ చౌత్రీ చైర్మన్ లింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని బ్రాండిక్స్ బస్సు డ్రైవర్లు ఆందోళన

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జీతాలు పెంచాలని బ్రాండిక్స్ కు కార్మికులను తరలించే బస్సు డ్రైవర్లు శుక్రవారం ఆందోళన చేపట్టారు . బ్రాండిక్స్ డ్రైవర్లకు నెలకు 18000 జీతం పెంచుతామని యాజమాన్యం హామీ ఇచ్చింది కానీ యాజమాన్యం నెలకు తొమ్మిది వందలు మాత్రమే పెంచారని ఆరోపించారు. దీన్ని నిరసిస్తూ బ్రాండిక్స్ బస్సు డ్రైవర్ల ఆందోళన చేశారు. వీరి పోరాటానికి సిఐటియు అచ్యుతాపురం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము అన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బ్రాండిక్స్ డ్రైవర్లకు అతి తక్కువ వేతనాలతో యాజమాన్యాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. వీరికి ధరల పెరుగుదలకు అనుగుణంగా చట్టప్రకారం నెలకు ఇరవై నాలుగు వేలు వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ , పిఎఫ్ అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు . బ్రాండిక్స్ లో డ్రైవర్లు పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా నిత్యం శ్రమదోపిడికి గురవుతున్నారని ఆరోపించారు . కార్మికులు కోరుకునే విధంగా వేతనాలు పెంచాలని లేదంటే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో (ఇంగ్లీషు) చేరడానికి

ధరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంనకు 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ ,ఎపిఆర్ స్కూల్ (గర్ల్స్) భీమునిపట్నం, కోడి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖజిల్లాలో నర్సీపట్నం (బాలురు), భీమునిపట్నం, అచ్యుతాపురం(బాలికలు),12 మైనారిటీ గురుకుల పాఠశాలలో5వ తరగతి ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల31లోగా ధరఖాస్తు చేసుకోవాలనీ చెప్పారు.

జూన్ 10 న లాటరీ పద్ధతిలో ఎంపిక... ఎంపిక అయిన విద్యార్థులుకు కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా గురుకుల పాఠశాలలో సీట్లు కేటాయిం చనున్నట్లు తెలిపారు.

పూర్తి సమా చారం కొరకు 986655 9618, 94410 23972 నెంబర్లను ఆఫీసు పని వేళల్లో సంప్రదిం చాలనీ అన్నారు. ధరఖాస్తు చేయడానికి APRS.apcfss.in ని చూడాలని అన్నారు.

ఈనెల 15న ఇస్కాన్ ఆలయ ప్రాంగణంలో

శ్రీ నరసింహ చతుర్ధశి జరిపేందుకు సర్వం సిద్ధం

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఈ పవిత్రమైన రోజున, భక్తులు తెల్లవారుజామున 4.30 గంటలకు స్వామివారి మంగళ హారతి దర్శనం చేసుకుంటారు. ఉదయం 8 గంటలకు, దర్శన ఆరతి మరియు కొత్త దుస్తులు , అందమైన ఆభరణాలతో అలంకరించబడిన శ్రీ శ్రీ రాధా దామోదర్ మరియు స్వామివారి అద్భుతమైన మరియు ప్రత్యేకమైన చందన్ లగీ దర్శనం ఉంటుంది. మరియు పూల ఆభరణాలు. బెంగుళూరు మరియు దక్షిణ భారతదేశంలోని అనేక ఇతర నగరాల నుండి వారి ప్రత్యేక అలంకార మరియు అభిషేకం కోసం వివిధ రకాల పువ్వులు తెప్పిస్తున్నారు. ఆ తర్వాత, శ్రీ సాంబ దాస్ ప్రభుజీ నరసింహ దేవుడి యొక్క ప్రత్యేకతను వివరిస్తూ ప్రవచనం ఉంటుంది. ఉదయం 10 గంటల నుండి ప్రజల అందరి క్షేమం కోసం నరసింహ యజ్ఞం నిర్వహిస్తారు. నరసింహ చతుర్దశి గురించి హెచ్.జి. డాక్టర్ నితాయి సేవిని మాతాజీ యొక్క జ్ఞానోదయమైన ఉపన్యాసంతో సాయంత్రం కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఆ తరువాత, భక్తులు కీర్తనలు ఆలపిస్తూ, భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక పారవశ్యం యొక్క అంతులేని తరంగాలను మేల్కొల్పుతుండగా వారి స్వామికి అభి షేకం నిర్వహిస్తారు. అభిషేకం తరువాత, దేవుడిపై ప్రేమతో నిండిన హృదయాలతో అనేక మంది భక్తులు తయారు చేసిన వందల రకాల రుచికరమైన వంటకాలను అందిస్తారు. తరువాత అందరికీ ప్రత్యేక మైన విందు ప్రసాదంతో కార్యక్రమం ముగు స్తుంది. ఆలయానికి చేరుకోలేని వారి కోసం పైన పేర్కొన్న అన్ని కార్యక్రమాలు You tube (@iskcon vizag రోజువారీ దర్శనం) మరియు Facebook (@ iskcon-vizag లో ప్రత్యక్ష ప్రసారం చేయ బడతాయి. మరిన్ని వివరాల కోసం, దయచేసి వంశీకృష్ణ ఏ 8978971415ను సంప్రదించండి



నర్సుల సేవలను గుర్తించాలి

గాజువాక (విజయభాను న్యూస్): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లో నర్సుల పాత్రను అందరూ గుర్తించాలని, వారి సేవలకు తగిన ప్రోత్సాహకాలను అందిం చాలని కింగ్ జార్జి హాస్పటల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సత్య వల్లి అన్నారు. స్థానిక మల్కాపురం లోని సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలలో జరిగిన అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం లో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- నర్సులకు తగిన రక్షణ భద్రత కల్పించాలని, వారి హక్కులను కాపాడాలని అన్నారు. నర్సింగ్ విద్యపై ప్రభుత్వాలు మరింత ఎక్కువ నిధులు కేటాయించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయిస్ మేరీ మాట్లాడుతూ- నర్సులు మరింత శ్రద్ధతో నూతన విషయాలను తెలుసుకోవాలని, ఎల్లప్పుడూ చిరునవ్వుతో, అంకితభావంతో పని చేయాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఆటపాటలతో, నృత్యాలతో నర్సింగ్ విద్యార్థినులు ఆహూతులను అలరించారు. విజేతలను, పోటీలలో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ హాస్పిటల్ పరిపాల నాధికారి సిస్టర్ బిన్సీ, సీనియర్ నర్సింగ్ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రదీప్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఎస్సీ, ఎస్టి గ్రామాలకు, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించాలి

- గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు

అల్లూరి సీతారామరాజు జిల్లా.(విజయభాను)పాడేరు. కేంద్రం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో జగన్ ఇచ్చిన ఉచిత హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు, నాడు గిరిజన గ్రామాల్లో 100 యూనిట్ల వరకు ఉచిత విధ్యుత్ అందిస్తామని హామీలు ప్రకటించి నేడు గిరిజన ప్రజలను, రైతులను మోసం చేసిన ఘనత వైసీపీ పార్టీ నాయకులకే దక్కుతుందని అన్నారు, పూరి గుడిసె లో కూడా లక్షల్లో కరెంటు బిల్లు వస్తున్నది అని, అలాగే ఏపీ ఎస్ ఆర్ టి సి బస్సు ల్లో కూడా ప్రయాణ ఛార్జిలను అమాంతం గా పెంచడమే కాక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాదని, సామాన్య ప్రజలు ఇంకా జీవనం ఎలా గడప గలరని ఆవేదన వ్యక్తం చేసారు,సామాన్య ప్రజానీకం మీద మీకెందుకు ఇంత కక్ష అని ప్రశ్నిస్తున్నామన్నారు? జగన్ ఒక సారి మీ అధికార భవంతి విడి ప్రజల్లోకి వస్తే మీరు చేసే అభివృద్ధిపేరిట చేసే ఉత్తుత్తి ప్రచారాలకు, వాస్తవలకు తేడా తెలుస్తుంది అని, ఇదివరకే గడప గడపకు వైసీపీ కార్యక్రమం లో పాల్గొన్న మీ అధికార పార్టీ ఏం ఎల్ ఏ లకు తీవ్ర వ్యతిరేకత ఎదురయిందని దీనిని బట్టి మీ పాలన ఏవిధంగా జరుగుతుందో స్పష్టంగా తెలుస్తుంది అని, కావున విధ్యుత్, ఆర్ టి సి, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేంత వరకు దప దపాలుగా బీజేపీ ఉద్యమం చేస్తుందని రాష్ట్రా ప్రభుత్వనికి హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రదాన కార్యదర్శి కూడా కృష్ణా రావు,ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇంచార్జ్ కురుసా రాజరావు,రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి భి వి భారతి,రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ,జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి అరిమేల రాజు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మర్రి అర్జున,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు రీమేలి చంద్రరావు,మండల అధ్యక్షులు మునుకుర్తి అప్పలరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధశాస్త్ర విభాగాధిపతిగా

డాక్టర్ ఎస్.పుల్లారావు అభినందించిన ఆచార్యులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) అర్ధశాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య డాక్టర్ ఎస్. పుల్లారావు నియమితులయ్యారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం ఆయన విభాగంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య పుల్లారావును ఆటా అధ్యక్షులు ఆచార్య జాలాది రవి, సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, హెచ్ఆర్‌డిసి సెంటర్ డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, సోషల్ ఎక్స్‌క్లూజన్, ఇంక్లూజివ్ స్టడీస్ సెంటర్ సంచాలకులు పి.సుబ్బారావు, ఆచార్య చల్ల రామక్రిష్ణ పలువురు ఆచార్యులు అభినందించారు.

కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఉచిత మెడికల్ క్యాంపు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక డచ్ వీధిలో ఉన్న స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ కోవిడ్ నిబంధనలు ననుసరించి మెడికల్ క్యాంపునకు రావాలనీ అన్నారు. ఇక్కడకు వచ్చిన వారికి డాక్టర్లు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి హెూమియో మందులు పంపిణీ చేస్తారన్నారు. కోవిడ్ నిబంధనలు అనుసరించి ఈ కార్యక్రమంలో పాల్గొవాలనీ ఆయన కోరారు.

విశాఖలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బాలల ప్రాంగణంలో

పిల్లల కోసం పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి వెంకట రమణ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బాలల ప్రాంగణంలో పిల్లల కోసం పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, బాలల కోసం ఫిలిం ఫెస్టివల్స్, వేసవి శిబిరాలు, వారాంతపు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి వెంకట రమణ వి ఏమ్ ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర కి శుక్రవారం వినతిపత్రం అందజేశారుగతంలో వుడా చిల్డ్రన్ థియేటర్ లో బాలల కోసం వేసవి శిబిరాలు,ఫిల్మ్ ఫెస్టివల్,పోటీలు నిర్వహించే వారు. నూతనంగా నిర్మించిన బాలల ప్రాంగణంలో పిల్లల కోసం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రస్తుతం ఈ ప్రాంగణంలో ప్రభుత్వ కార్యక్రామాలు, ప్రయివేటు కార్యక్రమాలు మాత్రమే జరుగుతున్నాయి. పిల్లల కోసం కట్టిన ఈ ప్రాంగణం కేవలం పెద్దలకే ఉపయోగపడుతోంది. ఈ వేసవి నుంచి పిల్లల కోసం శిబిరాలు నిర్వహించాలని బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

పార్టీ నేతలకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పిలుపు

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, ఆయన సహచరులు నిత్యం ప్రవచించే కనిష్ఠ ప్రభుత్వం గరిష్ఠ పాలన నినాదానికి అర్థం ప్రజల్లో చీలిక తేవడం, మైనార్టీలపై దాడులు, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడమేనన్నారు. దేశాన్ని శాశ్వతంగా చీలిక స్థితిలో ఉంచడం, ప్రజలు నిరంతరం భయం, అభద్రతలో బతికేలా చేయడమే దాని అర్థమని పేర్కొన్నారు. సమాజంలో అంతర్భాగంగా ఉన్న మైనార్టీలను తరచూ లక్ష్యంగా చేసుకోవడం, వారిని బాధితులుగా చేయడమే 'కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే నినాదం అర్థమంటూ మండిపడ్డారు. మోదీ పాలనలో ప్రజలు భయంభయంగా బతుకుతున్నారని వ్యాఖ్యానించారు. మైనార్టీలను హింసిస్తున్నారని, గాంధీజీని చంపిన వాళ్లను కీర్తిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత స్వార్థం వీడాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీ మనకు చాలా ఇచ్చింది.. తిరిగి ఇవ్వాల్సిన సమయమిదే..!

దేశంలో సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని సోనియా ఆందోళన వ్యక్తంచేశారు. నరేంద్ర మోదీ పాలన ఇకపై కూడా కొనసాగితే దేశం అనేక సవాళ్లను, ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మోదీని దీటుగా ఎదుర్కొనేందుకు, పార్టీని ప్రబల శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చి దేశ సమగ్రతను నిలబెట్టేందుకు సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. గాంధీ చంపిన వాళ్లను కీర్తిస్తూ.. వారిని హీరోలుగా చిత్రీకరించడం ద్వారా గాంధీజీ, నెహ్రూలకు సంబంధించిన జ్ఞాపకాలను లేకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయని సోనియా ఆరోపించారు. వీటిని పూర్తిస్థాయిలో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. మతపరమైన విభజనను ఎదుర్కొని దేశాన్ని పునర్మించాలనే లక్ష్యంతో మున్ముందు పనిచేయాలని నిర్దేశించారు. ఇప్పటివరకు నేతలు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ చాలా ఇచ్చిందని.. ఇప్పుడు మనమంతా పార్టీకి ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందుకోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

పార్టీలో తక్షణ మార్పులు అవసరం..

భాజపా, ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థల విధానాల ఫలితంగా దేశం ఎదుర్కొంటోన్న అనేక సవాళ్లపై చర్చించేందుకు నవ సంకల్ప్ చింత్ శిబిర్ అవకాశం కల్పిస్తోందని సోనియా గాంధీ అన్నారు. ప్రస్తుత సమయంలో పార్టీలో సత్వరమే సంస్థాగత మార్పులు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. నేతల పనితీరులోనూ మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యా నించారు. వ్యక్తిగత లక్ష్యాల కన్నా సంస్థపైనే ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. పార్టీ నేతలంతా చింతన్ శిబిరంలో తమ అభిప్రాయాలను బహిరంగంగా చెప్పాలని విజ్ఞప్తి చేసిన సోనియా.. అయితే, పార్టీ బలంగా, ఐక్యంగా ఉందనే సందేశాన్ని దేశానికి ఇవ్వాలన్నారు. పార్టీ వ్యూహాల్లోనూ మార్పు అవసరమన్నారు. ద్వేషం రగిలించే మంట ప్రజల జీవితాలపై పెను ప్రమాదం తీసుకొస్తుందన్న ఆమె.. ఇది తీవ్ర సామాజిక పరిణామాలకు దారితీస్తుందని.. ఊహించిన దానికన్నా తీవ్రమైందేనన్నారు. చింతన్ శిబిరం దేశంలోని సమస్యలను చర్చించేందుకు, ఆత్మశోధన అర్థవంతంగా కొనసాగేందుకు ఓ గొప్ప అవకాశంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

చర్చల్లోకి మొబైల్ ఫోన్లకు 'నో'

చింతన శిబిరానికి సోనియా, రాహుల్, ప్రియాంక సహా దాదాపు 400 మందికి పైగా నేతలు హాజరయ్యారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత నిర్వహిస్తున్న ఈ మేథోమథన సదస్సులో కీలక మార్పులు జరుగుతాయని ఇప్పటికే ఆ పార్టీ సీనియర్ నేత అజయ్ మాకెన్ వ్యాఖ్యానించారు. కుటుంబంలో ఒకరికే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించే అంశం పరిశీలనలో ఉన్నట్టు తెలిపారు. సోనియా గాంధీ ప్రారంభోపన్యాసం తర్వాత ప్రతినిధులంతా ఆరు గ్రూపులుగా ఏర్పడి చర్చలు మొదలు పెట్టారు. దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు, ఉపాధి, రైతులకు సంబంధించిన అంశాలతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్టు సమాచారం. ఈ చర్చల క్రమంలో పార్టీ కీలక జాగ్రత్తలు తీసుకుంది. ఏ ఒక్క నేత కూడా మొబైల్, ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి తీసుకెళ్లరాదని ఆదేశించింది. చర్చల సమయంలో వాటిని తమ వద్ద పెట్టుకోవద్దని కఠిన హెచ్చరికలు చేసింది. చర్చలు జరిగే అంశాల్లో ఏ ఒక్క విషయం బయటకు రాకుండా గోప్యత పాటించాలని ఏఐసీసీ అధిష్ఠానం ఆదేశించింది.

వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా జమ చేసిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి

వేట నిషేధకాలంలో వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా ఒక్కో లబ్ధిదారునికి 10 వేలు

జిల్లాలో 14043 మందికి 14,043 కోట్లు జీవనభృతి పంపిణీ

శ్రీకాకుళం : వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డిబిటి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నగదు జమచేశారు. వేట నిషేధం అమలులో ప్రభావిత కాబడిన కుటుంబాలకు నాలుగో విడత వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయలు మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తూర్పు గోదావరి జిల్లా నుండి జీవనబృతి జమ చేశారు.పంచ భూతాలుతో పోరాటం చేస్తున్న జీవితాలని, అలాంటి వారికి ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి మానవతావాదని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. జిల్లా నుండి ఈ మూడేళ్ల నుండి 9 లక్షల 18 వేల మెట్రిక్ టన్నుల చేపలు ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కోస్టల్ కారిడార్, పోర్టులు, హార్బర్ లు ఏర్పాటైతే రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మారిపోతాయన్నారు. రాష్ట్రానికి ప్రధాన ఆదాయాన్నిచ్చేదే మత్స్య శాఖ కాబోతోందన్నారు. బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకటినున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఆక్వా హబ్ లు ఏర్పాటు కానున్నాయని వివరించారు. బుడగట్లవానిపాలెంలో 300 కోట్లతో జట్టీ నిర్మించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు మత్స్యకారులు సముద్రంలో వేట నిషేధం కాల సమయంలో వారికి జీవనభృతిని ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా ప్రతీ యేడాది ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. జిల్లాలో 4 వేల 365 అర్హత గల బోట్లు ఉండగా అందులో 14 వేల 43 మంది అర్హత గల మత్స్యకారులు ఉన్నట్లు వివరించారు. వీరికి వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా పథకం 14, 04,30,000/- కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో రణస్థలం మండలంలో 1926 మంది అర్హత గల మత్స్యకారులు ఉండగా 192.6 లక్షల రూపాయలు, ఎచ్చెర్ల మండలంలో 1697 మంది అర్హత గల మత్స్యకారులు ఉండగా 169.7 లక్షల రూపాయలు, శ్రీకాకుళం మండలంలో 1000 మంది అర్హత గల మత్స్యకారులు ఉండగా 100 లక్షలు, గార మండలంలో 2000 మందికి 200 లక్షలు, పోలాకి మండలంలో 1371 మంది ఉండగా 137.1 లక్షలు, సంతబొమ్మాళి మండలంలో 1233 మందికి 123.3 లక్షలు, వజ్రపుకొత్తూరు మండలంలో 1682 మందికి 168.2 లక్షలు, మందస మండలంలో 215 మందికి 21.5 లక్షలు, సోంపేట మండలంలో 1202 మందికి 120.2 లక్షలు, కవిటి మండలంలో 1450 మందికి 145 లక్షలు, ఇచ్ఛాపురం మండలంలో 267 మందికి 26.7 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు పీరియా విజయ మాట్లాడుతూ మత్స్యకారులు వేటకు వెళితే తిరిగి వస్తారో రారో తెలియని జీవితాలన్నారు. వారికి జీవనభృతి కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ప్రతీ ఒక్కరిని ఆర్థికంగా ఆదుకొనేందుకు అనేక ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ మత్స్యకార భరోసా ఇచ్చి మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించినట్లు పేర్కొన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అందరూ ఆర్థిక, రాజకీయంగా, సామాజికంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. వ్యవసాయ బోర్డు అధ్యక్షుడు నేతాజీ మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ కంపెనీతో త్వరలోనే ఎంఒయు కుదుర్చుకోనున్నట్లు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో తీరప్రాంతం, జిల్లాలో మత్స్యకార మండలాలు 11 ఉన్నాయన్నారు. జిల్లాలో 14 వేల 43 మంది అర్హత గల మత్స్యకారుల ఉన్నట్లు చెప్పారు. అర్హత గల మత్స్యకారులు భృతి అందకపోతే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సబ్సిడీ పై డీజలరఫరా మంచినీళ్ళ పేటలో చేపల జట్టీ పనులు జరుగుతున్నాయన్నారు. కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి మత్స్యకారుల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించినట్లు చెప్పారు. సబ్సిడీ పై డీజిల్ ఆయిల్ ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లి మృతి చెందితే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియో ఇస్తున్నట్లు పేర్కొన్నారు.మత్స్యకారుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నట్లు వివరించారు. మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మైలపల్లి మహాలక్ష్మి, జిల్లా మత్స్యకార అధ్యక్షుడు కె. నరసింహరావు లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ బోర్డు అధ్యక్షుడు నేతాజి, మత్స్యకార బోర్డు డైరెక్టర్ మైలపల్లి మహాలక్ష్మి, హేమమాలిని, కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జిల్లా మత్స్యకార అధ్యక్షుడు కె. నరసింహరావు, ఆప్కాస్ ఛైర్మన్ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మత్స్యకారులకు నమూనా చెక్కును అందజేశారు.

కేంద్రమంత్రులకు ఏపీ సీఎం జగన్ లేఖలు

అమరావతి: కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖలు రాశారు. వంటనూనెలకు కొరత ఏర్పడిన నేపథ్యంలో ఆవనూనెపై దిగుమతి సుంకం తగ్గించాలని లేఖల్లో సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, పరిశ్రమలు.. వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరుగా లేఖలు రాశారు సీఎం జగన్. రష్యా-ఉక్రెయిన్ పరిస్థితుల దృష్ట్యా సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు కొరత ఏర్పడిందన్న సీఎం జగన్.. ఈనేపథ్యంలో ఆవనూనె దిగుమతులపై దిగుమతి సంకాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు రెండు శాతం సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ఉక్రెయిన్, రష్యాల నుంచే దిగుమతి చేసుకుంటున్నామని లేఖలో సీఎం జగన్ గుర్తు చేశారు. అయితే తాజా పరిస్థితుల వల్ల ఒక్కసారిగా ప్రపంచంలో ఈ వంటనూనెలకు కొరత ఏర్పడిందని.. ఈ ప్రభావం వినియోగదారులపై పడిందని సీఎం జగన్ లేఖలో ప్రస్తావించారు.

భారత్ సహాయాన్ని ప్రస్తావించిన శ్రీలంక కొత్త ప్రధాని

సన్నిహిత సంబంధాల కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడి

కొలంబో: ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోన్న శ్రీలంకలో రాజకీయ అనిశ్చితికి కాస్త తెరపడింది. ఈ క్రమంలో కొత్తగా ప్రధాని పీఠం ఎక్కిన రణిల్ విక్రమసింఘె.. భారత్‌తో సన్నిహిత సంబంధాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తన దేశం ఎదుర్కొంటోన్న క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు భారత్ అందిస్తోన్న తోడ్పాటుపై కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో విక్రమసింఘె మాట్లాడుతూ.. 'నేను భారత్‌తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాను. భారత ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను' అంటూ మనదేశం అందిస్తోన్న సహాయం గురించి ప్రస్తావించారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఈ ద్వీపదేశాన్ని ఆదుకునేందుకు భారత్ వివిధ రూపాల్లో 3 బిలియన్ల డాలర్లను అందించేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే బియ్యం, చమురు వంటి అత్యవసరాలను పంపిన సంగతి తెలిసిందే. శ్రీలంక పార్లమెంటులో ఒకేఒక్క సీటు ఉన్న యూఎన్‌పీ అగ్రనేత రణిల్ గురువారం ప్రధాని పదవి చేపట్టారు. తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభం కారణంగా దేశమంతటా పెల్లుబికిన నిరసనలకు తల్లొగ్గి ప్రధాని పదవికి మహీంద రాజపక్స సోమవారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అనంతరం నూతన ప్రధానమంత్రి నియామక ప్రక్రియకు ఉపక్రమించిన దేశాధ్యక్షుడు గొటబాయ రాజపక్స.. ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. చివరకు రణిల్‌ను ప్రధాని మంత్రిగా నియమిస్తున్నట్లు నిన్న ప్రకటించారు. నూతన ప్రధానితో కలిసి పనిచేసేందుకు భారత్ ఎదురుచూస్తోందని కొలంబోలో భారత హైకమిషన్ ఇంతకుముందే ఓ ప్రకటనలో పేర్కొంది.

ఈ ఆహారాలతో క్యాన్సర్లను నిరోధించవచ్చు

క్యా...న్స...ర్... ఈ మూడక్షరాల్ని తలుచుకుంటేనే మృత్యువు కళ్లముందు మెదులుతుంది. ఆ భయానికి ప్రధాన కారణం.. చెడు అలవాట్లు, అపోహలు, అనుమానాలు, అవగాహన రాహిత్యం వల్లనేనని నిపుణులు చెప్తున్నారు. శరీరంలోని కణాలు క్రమబద్ధంగా విభజన చెందడంలో అదుపుతప్పడం వల్ల కణాలు క్షీణించకుండా సమూహం ఏర్పడి కణితిలా మారుతాయి. ఇవే క్యాన్సర్ వ్యాధికి దారితీస్తాయి. వీటిలో కొన్ని అపాయకరమైనవి. కాగా, మరికొన్ని నిరపాయకరమైనవి ఉంటాయి. అనువంశికత, జీవనశైలి, ఆహారపుటలవాట్లు, మద్యం సేవించడం, తంబాకు, సిగరెట్ అలవాట్లు క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. క్యాన్సరును ఖచ్చితంగా నివారించే పద్ధతి ఏదీ లేదు. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వచ్చే అపాయాన్ని కొంతవరకూ నివారించుకోవచ్చు. కన్సర్ అనగానే భయపడిపోవడం కన్నా.. అసలు ఎందుకు వస్తుంది..? వచ్చినప్పుడు ఎలా గుర్తించాలి..? రాకుండా ఎలాంటి జీవనశైలిని అలవర్చుకోవాలి..? ఎలాంటి ఆహారాలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చు..? అనే విషయాలను తెలుసుకోవాలి. మనం తీసుకునే ఆహార పదార్థాలతో క్యాన్సర్లు వస్తాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తుండగా.. పలు రకాల ఆహారాలతో క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చని డాక్టర్లు చెప్తున్నారు. విటమిన్ బీ ఎక్కువగా లభించే ఆహారాలు, ఉదయం అల్పాహారంగా తీసుకొనే తృణధాన్యాలు, గోధుమ ఉత్పత్తుల్లోని ఫోలేట్ అనే రసాయనం కోలన్, రెక్టమ్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా మనల్ని రక్షిస్తాయి. వెల్లుల్లి జాతికి చెందిన ఆహారాలతో పాటు ఒమెగా 3-ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉండే సాల్మన్ చేపలు, వాల్‌నట్, లిన్‌సీడ్ ఆయిల్‌తో మెదడు క్యాన్సర్లను నివారించవచ్చు.

ముదురురంగు పండ్లు, ఆకుకూరలతో పాటు విటమిన్ ఏ ఎక్కువగా ఉండే బొప్పాయి, క్యారట్, మామిడి వంటి తాజాపండ్లతో నోరు, గొంతు క్యాన్సర్లను నివారించవచ్చు. గుడ్లు ఎక్కువగా తీసుకొనే మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని కొన్ని పరిశోధనలు వెల్లడించాయి. విటమిన్-సీ అధికంగా ఉండే నిమ్మ, నారింజ, ద్రాక్ష, జామ ఎక్కువగా తినడం వల్ల చర్మక్యాన్సర్ తగ్గే అవకాశం ఉన్నదని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

కాల్షియం సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని గుర్తించారు. ప్రోటీన్లను అధికంగా కలిగి ఉన్న సోయా, ఫ్లేవర్డ్ సోయా పాలు, స్నాక్స్ వంటి వివిధ రకాలలో మార్కెట్లో ఇప్పుడు అందుబాటులో దొరుకుతున్నాయి. అధికంగా కాల్షియం లభించే పెరుగు, పాలు, అరటిపండ్లు, వంటి వాటిని ఆహారంలో తప్పక భాగం చేసుకోవాలి. పాలీఫీనాల్స్ ఎక్కువగా ఉండే గ్రీన్-టీ, దానిమ్మ కూడా ప్రోస్టేట్ క్యాన్సర్ కణాల వ్యాప్తిని సమర్థంగా అదుపు చేస్తాయి. బ్రకోలీ, కాలీఫ్లవర్‌తో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారించవచ్చుని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. బెర్రీలు, చెర్రీలు, టొమాటో, బ్రాకోలీతోపాటు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే మాంసాహారం, చేపలు, గుడ్లతోనూ ఎముక క్యాన్సర్ నివారించుకోవచ్చు. బీన్స్, అవిసె, సోయా, ద్రాక్షపండ్లు తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. విషయాలు తెలుసుకోవాలి..

క్యన్సర్ వ్యాధికి గురైన వారు తాము ఎదుర్కొంటున్న రకం క్యాన్సర్ గురించిన విషయాలు తెలుసుకోవాలి. చికిత్స సమయంలో, చికిత్స తర్వాత సైడ్ ఎఫెక్ట్స్ ఎలా ఉంటాయో అర్థం చేసుకొని మసలుకొనేలా ప్రిపేరవ్వాలి. మీరు ఎదుర్కొంటున్న క్యాన్సర్ గురించి కుటుంబసభ్యులతోగానీ, స్నేహితులతోగానీ, కౌన్సిలర్‌తోగానీ చర్చిస్తూ ఉండాలి. అధునాతన చికిత్సల గురించి తెలుసుకొంటూ వాటిని పొందేందుకు వీలు చేసుకోవాలి. ఆందోళనను తగ్గించుకోవడానికి యోగా, మెడిటేషన్, హిప్నాటిజం, తైచీ, అరోమాథెరపీ వంటివి చేయాలి. వీలు చిక్కినప్పుడు అధీకృత నిర్వాహకులచే మసాజ్ చేయించుకోవాలి. చికిత్స నిర్వహణకు ఖర్చు తడిసిమోపెడవుతున్నందున వ్యయంపై దృష్టిసారించాలి. కంటి నిండా నిద్రపోయేలా బెడ్రూంను సిద్ధం చేసుకోవాలి. నిద్రాభంగం కలుగకుండా చూసుకోవాలి. నిత్యం పరిశుభ్రంగా స్నానమాచరిస్తూ శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. అదేవిధంగా శరీరంపై అవాంఛిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ఎప్పుడూ పది మందితో కలిసి ఉండేలా కలివిడిగా ఉండటం ద్వారా సంతోషంగా మెలగవచ్చు.

ముందస్తు జాగ్రత్తలు

మన శరీరం బరువు అతిగా ఉండటం వల్ల కొన్నిరకాల క్యాన్సర్లు మన అవయవాలపై దాడిచేసే ప్రమాదమున్నది. అందుకని మితంగా ఆహారం తీసుకోంటూ సిగరెట్, మద్యం మానుకోవడం చాలా అవసరం. రెడ్ మీట్‌ను మొత్తానికి దూరంగా పెట్టాలి. బయటి వాతావరణంలో తిగిరే వారికి ఆల్ట్రా వయోలెట్ రేస్ కారణంగా చర్మ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నందున సన్‌స్క్రీన్ లోషన్స్ వాడుకోవాలి. సాధ్యమైనంత ఎక్కువగా కూరగాయలు తీసుకోవాలి. అయితే విటమిన్ సప్లిమెంట్స్ తీసుకొంటున్నాం మాకేం మందులు, ఆహారాలు అవసరం లేదని అనుకోవద్దు. సప్లిమెంట్స్ కూరగాయలు, పండ్లకు సరిరావని గుర్తించాలి. వీలైనంత వరకు చక్కెర తినకుండా జాగ్రత్తపడాలి. కూల్‌డ్రింక్స్, ఆర్టిఫీషియల్ డ్రింక్స్, మిఠాయిలు, ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం మానేయాలి. వీలైతే బెల్లం వాడుకోవాలి. అందుబాటులో ఉన్న వైద్యుడి వద్దకు వెళ్లి హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. నిత్యం కనీసం అర్థగంటసేపైనా వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్స్ విడుదలై కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి. అలాగే బరువు కూడా తగ్గించుకోవచ్చు.



పుచ్చపండు లాంటి ఆరోగ్యం!

ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూరించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపం డులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉం టాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు గానూ పనిచేస్తాయి. అంటే రోగని రోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతా యన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా.

కంటి చూపు మెరుగు: పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

రక్త ప్రసరణ ఉత్తేజం: పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

రక్తపోటు అదుపు: పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు

అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

పుండ్లు మాన్పుతుంది: ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది.

ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!

మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

2.మీలో మీరు మాట్లాడుకోవడం

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

3.పుస్తకాల పురుగు

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

4.కష్టాలతో ఎంజాయ్

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట.

మద్యంతో మరింత చలి!

చలి నుంచి కాపాడుకోవటానికి కొందరు మద్యం తాగటం చూస్తుంటాం. దీంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ. మద్యం తాగిన తర్వాత ఒళ్లు కాస్త వెచ్చబడినట్టు అనిపించటం నిజమే. అయితే ఇదేమీ ఎక్కువసేపు ఉండేది కాదు. తాత్కాలిక ప్రభావమే. మద్యం రక్తనాళాలు విప్పారేలా చేస్తుంది. ముఖ్యంగా చర్మం కింది సూక్ష్మ రక్తనాళాలు విప్పారతాయి. దీంతో చర్మానికి రక్త సరఫరా పెరిగి, వేడి భావన కలుగుతుంది. ఇది చలి నుంచి కాపాడుకోవటానికి శరీరం చేసే ప్రయత్నానికి విరుద్ధం. సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఒంట్లోంచి వేడి బయటకు

వెళ్లకుండా మన శరీరం రక్తనాళాలు సంకోచించేలా చేసుకుంటుంది. మద్యం తాగితే ఈ రక్షణ ప్రక్రియ దెబ్బతింటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. బయటి చలి ప్రభావానికి ఇది త్వరగా చల్లారుతుంది కూడా. మరోవైపు రక్త ప్రసరణ మూలంగా పుట్టిన వేడిని చల్లార్చుకోవటానికి చెమట్లు పడుతుంటాయి. ఫలితంగా ఒంట్లోని అవయవాల ఉష్ణోగ్రత (కోర్ టెంపరేచర్) తగ్గుతుంది. కొన్నిసార్లు మనకు తెలియకుండానే చాలా వేగంగా శరీర ఉష్ణోగ్రత పడిపోతుంది. శరీర ఉష్ణోగ్రత అతిగా పడిపోతే తలతిప్పు, సరిగా మాట్లాడలేకపోవటం, ఏకాగ్రత కొరవడటం వంటి దుష్ప్రభావాలెన్నో ముంచుకొస్తాయి. ఇక అతిగా మద్యం తాగటం వల్ల అధిక బరువు, గుండెజబ్బులు, కాలేయ జబ్బులు, క్యాన్సర్ల వంటి సమస్యల ముప్పులూ పెరుగుతాయి. కాబట్టి చలి నుంచి కాపాడుకోవటానికి మద్యం తాగటం కన్నా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం, ఉన్ని దుస్తులు ధరించటం, తలకు చెవులకు మఫ్లర్ కట్టుకోవటం, విటమిన్ సితో కూడిన పుల్లటి పండ్లు తినటం, చర్మానికి తరచూ మాయిశ్చరైజర్లు రాసుకోవటం మంచిది.

గుండె ఆరోగ్యానికి చిన్న మార్పులైనా చాలు!



గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవటం, గుండెజబ్బుల బారినపడకుండా చూసుకోవటం ఎంత ముఖ్యమో కొవిడ్-19 మహమ్మారి మరోసారి గుర్తుచేసింది. గుండెజబ్బులతో బాధపడేవారికి కరోనాజబ్బు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టటం చూస్తున్నదే. కరోనాతో మరణించినవారిలో గుండెజబ్బులు గలవారి సంఖ్యా ఎక్కువగా ఉండటం తెలిసిందే. మనకు కొవిడ్-19 కారక సార్స్-కోవీ-2 కొత్తదే కావొచ్చు. ఇది విసిరిన సవాళ్లు కొత్తవి కావొచ్చు. కానీ గుండెజబ్బుల మీద దశాబ్దాలుగా అధ్యయనాలు సాగుతూనే ఉన్నాయి. జీవనశైలి పరమైన అలవాట్లు గుండె మీద ఎంతగానో ప్రభావం చూపుతాయన్నది ఇవన్నీ స్పష్టంగానే పేర్కొంటున్నాయి. పొగ మానెయ్యటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, చురుకుగా ఉండటం, బరువు తగ్గటం, రక్తపోటు అదుపులో ఉంచుకోవటం, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవటం, రక్తంలో గ్లూకోజును తగ్గించుకోవటం.. ఈ ఏడు సూత్రాలు గుండెకు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు. ఇవి ఒక్క గుండె ఆరోగ్యానికే కాదు, కొవిడ్-19, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పులు తగ్గటానికీ దోహదం చేస్తాయి.

మరీ ఏడు సూత్రాలంటే ఎలా? అన్నీ పాటించటం ఎక్కడ కుదురుతుంది? అనుకునేవారు కొన్ని ఆచరించినా చాలు. ఆ మాటకొస్తే అందరికీ బరువు తగ్గాల్సిన, గ్లూకోజు అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉండకపోవచ్చు. చాలామందికి పొగ తాగే అలవాటూ లేకపోవచ్చు. నిజానికి ఇక్కడ సూత్రాల సంఖ్య ప్రధానం కాదు. ఎంతవరకు ఆచరిస్తున్నామన్నదే ముఖ్యం. మనలో చాలామంది కూరగాయలు, పొట్టుతీయని ధాన్యాలు, చిక్కుళ్లు, పండ్ల వంటివి అంతగా తిననే తినరు. వ్యాయామాలూ సరిగా చేయరు. వారానికి కనీసం 150 నిమిషాల సేపు వేగంగా నడవటం వంటి ఒక మాదిరి తీవ్రమైన వ్యాయామం చేయాలన్నది నిపుణుల సిఫారసు. అలాగే వారానికి కనీసం 2 సార్లు బరువులు ఎత్తటం వంటి కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలూ చేయాలి. ఈ ఆహార, వ్యాయామ నియమాలు రెండింటిని పాటిస్తేనే బరువూ అదుపులో ఉంటుందనుకోండి. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్, గ్లూకోజు సైతం నియంత్రణలో ఉంటాయి. అందువల్ల కొన్ని చిన్న మార్పులతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం మీద దృష్టి పెట్టినా పెద్ద ఫలితమే కనిపిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

ఆహారంలో మార్పు: కొవ్వు పదార్థాలు తగ్గించుకోవటం ముఖ్యం. మాంసాహారులైతే అప్పుడప్పుడు మాంసానికి బదులు చిక్కుళ్లు తినొచ్చు. వీటితో కొవ్వులేకుండానే మంచి ప్రొటీన్ లభిస్తుంది. వేపుళ్లు కాస్త తగ్గించినా మేలే. వనస్పతికి దూరంగా ఉంటే ఇంకా మంచిది. అలాగే బాగా పాలిష్ పట్టిన బియ్యం కన్నా ఒక పట్టు బియ్యం, దంపుడు బియ్యం రుచి చూడొచ్చు. ఇంతకుముందు ఎరగని కొత్త కూరగాయలనూ ఒకసారి లాగించొచ్చు. ఇవేవీ కష్టమైన పనులేమీ కాదు.

గుండె వేగాన్ని పెంచే వ్యాయామాలు: వీటిని 10 నిమిషాలు చేసినా సరే. ఇందుకోసం ఇంటి చుట్టుపక్కల్లోనే కాస్త వేగంగా నడవొచ్చు. వీలుంటే ట్రెడ్‌మిల్ మీద నడవచ్చు. ఎలాంటి వ్యాయామ పరికరాలు లేవని బాధపడాల్సిన పనిలేదు. ఉన్నచోటే ఎగరటం, గుంజీలు తీసినట్టు పిరుదులను మోకాళ్ల ఎత్తు వరకు వచ్చేలా నడుమును కిందికి తేవటం, కాళ్లు లేపటం, చేతులు తిప్పటం వంటివి చేసినా చాలు.

ఆరోగ్య సంఖ్యలపై అవగాహన: గుండె ఆరోగ్యం తీరుతెన్నులను శరీరమే పట్టిస్తుంది. వీటిని గుర్తించే నేర్పే కావాలి. ఇందుకోసం కొన్ని సంఖ్యల గురించి తెలుసుకొని ఉండటం మంచిది. ఒకసారి శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) ఎంతుందో చూసుకోండి. ఇది 18.5 నుంచి 25 మధ్యలో ఉండాలి. పెరిగితే జాగ్రత్త పడాల్సిందే. రక్తపోటు 120/80 కన్నా తక్కువ ఉండాలి. రక్తంలో మొత్తం కొలెస్ట్రాల్ సంఖ్య 200 ఎంజీ/డీఎల్ కన్నా మించకూడదు. ఇక పరగడుపున రక్తంలో గ్లూకోజు 100 ఎంజీ/డీఎల్ కన్నా తక్కువగా ఉండాలి. అయితే ఇవి అందరిలో ఒకేలా ఉండాలనేమీ లేదు. వయసు, ఇతరత్రా జబ్బులు, వంశపారంపర్యంగా వచ్చే స్వభావాల వంటివన్నీ వీటిపై ప్రభావం చూపొచ్చు. ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి ఆయా సంఖ్యలు ఎంత మోతాదులో ఉండాలో తెలుసుకొని, నడచుకోవాలి.

పచ్చబొట్లతో జాగ్రత్త!

పచ్చబొట్టు మనకు కొత్త కాదు. ఒకప్పుడు ముచ్చట కొద్దీ పొడిపించుకునేవారు. ఇప్పుడిదో సౌందర్య సాధనంగానూ మారిపోయింది. ఒకనాటి ఆలివ్ గ్రీన్‌లోనే కాదు, రకరకాల రంగుల్లోనూ పచ్చబొట్లు దర్శనమిస్తున్నాయి. వీటితో అందం ఇనుమడించటం మాట అటుంచితే కొన్ని ముప్పులు లేకపోలేదు. జాగ్రత్తలు తీసుకోకపోతే జబ్బుల బారినపడే ప్రమాదముంది.

కళాకారులు చేత్తో పట్టుకునే పరికరంతో చర్మం లోపలి పొరల్లోకి రంగు ద్రవ్యాలను జొప్పిస్తారు. మత్తుమందు ఇవ్వకపోవటం వల్ల కొంత నొప్పి పుడుతుంది. కొన్నిసార్లు రక్తస్రావం కావొచ్చు. సూదులను సరిగా శుభ్రం చేయకపోతే ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. హెపటైటిస్ బి, సి వంటి తీవ్ర ఇన్‌ఫెక్షన్లూ సోకొచ్చు.

కొన్ని వర్ణద్రవ్యాల్లో లోహాలుంటాయి. ముమ్ముందు ఎప్పుడైనా ఎంఆర్ఐ తీస్తే వీటి మూలంగా మంటతో కూడిన నొప్పి రావొచ్చు. వాపు తలెత్తొచ్చు. ఎంఆర్ఐ ఫలితాలూ తప్పుగా రావొచ్చు.

రంగులతో.. ముఖ్యంగా ఎరుపు, ఆకుపచ్చ, పసుపు, నీలి రంగులతో కొందరికి అలర్జీ మొదలవ్వచ్చు. ఇది దురదకు దారితీస్తుంది. కొన్నిసార్లు ఏళ్ల తర్వాత కూడా దురద రావొచ్చు.

చెమట గ్రంథులు ఉండే పొరల్లో రంగులను జొప్పించటం వల్ల చెమట గ్రంథుల పనితీరు అస్తవ్యస్తం కావొచ్చు. చెమట ఉత్పత్తి 50% వరకు తగ్గిపోవచ్చు. పెద్ద పెద్ద పచ్చబొట్లు పొడిపించుకున్నవారిలో ఇలాంటిది ఎక్కువ. వేడి, తేమతో కూడిన చోట్ల పనిచేసేవారికి, క్రీడాకారులకు ఇది చిక్కులు తెచ్చిపెట్టొచ్చు.

ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మకణాలు దెబ్బతిని, కణజాలం గట్టి పడొచ్చు. కొందరికి చిన్న చిన్న గడ్డల్లాంటివి ఏర్పడొచ్చు. దీంతో చర్మం సాగే గుణం తగ్గిపోతుంది. కదలికలు కష్టమవుతాయి. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాలం చికిత్స అవసరమవుతుంది.

ఇవి చూసుకోవాలి..

- పచ్చబొట్టు వేసేవారు విధిగా చేతులకు గ్లవుజులు ధరించేలా, స్టెరిలైజ్ చేసిన పరికరాలనే వాడేలా చూసుకోవాలి.
- టేబుళ్లు, చర్మాన్ని స్టెరిలైజింగ్ ద్రావణాలతో శుభ్రం చేసిన తర్వాతే పచ్చబొట్టు పొడిపించుకోవాలి.
- పచ్చబొట్టు వేయించుకున్నాక చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి. దుమ్ముధూళి, ఎండ పడనీయొద్దు. చర్మానికి అంటుకుపోయే దుస్తులు వేసుకోవద్దు. బొట్టు వేసిన భాగం నయం కావటానికి రెండు వారాలు పట్టొచ్చు.

డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులపై

ప్రజలలో అవగాహన కలిగించాలి

జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులు జిల్లాలో పూర్తిగా నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం మద్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల నివారణ పై వివిధ శాఖల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొంత వరకు డెంగ్యూ మరియు మలేరియా తగ్గుముఖం పట్టిందన్నారు. వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జి.వి.ఎం .సి., అధికారులతో కలిసి గ్రామీణ ప్రాంతాలలో లార్వా మరియు దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించడం, శానిటేషన్, రక్తనమూనాలు సేకరించడం, సేకరించిన శాంపిల్స్ ను వెంటనే పరీక్షించి వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. ప్రవేట్ ఆస్పత్రుల్లో డెంగ్యూ, మలేరియా నిర్ధారణ పరీక్షలు జరిగినప్పటికి , సదరు సమాచారం తో పాటు శాంపిల్స్ ను కూడా ప్రభుత్వ ఆస్పపత్రికి మరియు జి.వి.ఎం .సి వారికి తెలియజేయాలన్నారు. మంగళవారం, శుక్రవారాలు డ్రై డేలు గా పాటించాలని కలెక్టర్ తెలిపారు. పి.హెచ్.సి మరియు యు .పి.హెచ్.సి లలో పని చేస్తున్న మెడికల్ అధికారులు ఫీల్డు విజిట్ చేయాలన్నారు. కోవిడ్ వేక్సినేషన్ మొదటి డోసు శత శాతం పూర్తి చేయడం జరిగిందని, రెండవ డోసు కూడా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మిషా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేగా ఖచ్చితంగా పాటించాలన్నారు. వైద్యాధికారులు తమ దగ్గరకు వచ్చే వివిద రకాల రోగులకు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కలిగించాలన్నారు. ఎ.ఎన్.ఎం . ఆశా వర్క్ ర్లు ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి, జి.వి.ఎం.సి జోనల్ కమిషనర్లు, జిల్లా మలేరియా అధికారిణి మణి, ఎం.పి.డి.ఓలు, వైద్యాధికారులు, కె.జి.హెచ్.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వర్‌లో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం మహాసంప్రోక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని ఆహ్వానించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలో చైర్మన్ కేంద్ర మంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

మే 21 వ తేదీ నుంచి ఆలయ మహాసంప్రోక్షణకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, 26వ తేదీ విగ్రహ ప్రతిష్ఠ, మహా సంప్రోక్షణ, ఆవాహన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని కేంద్ర మంత్రి కి చైర్మన్ వివరించారు.

ఢిల్లీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావలసినదిగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కి ఆహ్వానపత్రాన్ని అందిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి.

జివిఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన చైర్పర్సన్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశంను శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘ సమావేశం మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అంశాలలో మొత్తం 23 అంశాలు పొందుపరచగా, 2 టేబుల్ అజెండాలు చేర్చడం అయిందని తెలిపారు. వీటిలో టెలికాన్ఫరెన్స్ సౌకర్యంకు సంబంధించిన అంశం, ఎన్ ఎం ఆర్ వర్కర్ల అంశం వాయిదా వేయడం అయినదని, మిగిలిన 21 అంశంలు ఆమోదం పొందాలని, టేబుల్ అజెండాలోని ఒక అంశం తిరస్కరించగా మరో అంశం ఆమోదించడం అయినదని జివిఎంసి కార్యదర్శి పణీరామ్ తెలిపారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డి.సి. (రెవిన్యూ) పి. నల్లనయ్య, జోనల్ కమిషనర్లు ఎస్. వెంకట రమణ, శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ కె వి ఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్.ఐ.డి.ఎం. జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమం

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నందు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్.ఐ.డి.ఎం.) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రసాయన మరియు పారిశ్రామిక విపత్తులపై వరకు అయిదు రోజుల జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. విపత్తుల నిర్వహణపై ఇటువంటి శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ పొందిన వారి సేవలు, విపత్తులు సంభవించినప్పుడు చాలా అవసరపడతాయన్నారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించి నందుకు ఎన్.ఐ.డి.ఎం. ప్రతినిధులకు మేయర్ ధన్యవాదములు తెలిపారు. కెమికల్ ఇండస్ట్రియల్ డిజాస్టర్ పై మల్టీ హజార్డ్ రిస్క్ రిడక్షన్ మరియు రిసైలైన్స్ పై ప్రత్యేక దృష్టి సారించే అంశాలపై శిక్షణ పొందడం అందరికీ మంచి పరిణామమన్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ఈ జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు "అసని" తుఫాన్ విశాఖలో సంభవించడం అందరం స్వయంగా వీక్షించడం అయిందని అన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు జివిఎంసి నందు ఎన్.ఐ.డి.ఎం. వారు నిర్వహించడం చాల అభినందనీయం అని అన్నారు. మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి జివిఎంసి సంసిద్ధంగా వుందని కమిషనర్ తెలిపారు. జివిఎంసి పరిదిలో సచివాలయాల వ్యవస్థ ఉన్నందున నగారంలో విపత్తులు సంభవించినప్పుడు వార్డు కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా ముందస్తుగా అప్రమత్త చర్యలు చేపడుతూ, ప్రజలకు రక్షణ కల్పించడం జరుగుతుందని కమిషనర్ ట్రైనీలకు తెలిపారు. విపత్తులు సంభవించినప్పుడు రిస్క్ మేనేజ్మెంట్, హజార్డ్ రిస్క్ అస్సెస్మెంట్, ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ మేనేజ్మెంట్, లీడ్ ఆడిటర్ ఎన్విరాన్మెంటల్ సేఫ్టీ, క్వాలిటీ ఎనర్జీ, రసాయన, పారిశ్రామిక విపత్తు నిర్వహణ ప్రణాళిక, ప్రథమ చికిత్స, మానసిక, సామాజిక సంరక్షణ తదితర అంశాలపై పలువురు డాక్టర్లు, రీసోర్స్ పర్సన్స్ ఈ శిక్షణలో తెలియపరచినందుకు కమిషనర్ వారికి ధన్యవాదములు తెలిపారు.

అనంతరం ఎన్.ఐ.డి.ఎం. జి.ఎం.ఆర్.డి. అధిపతి సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి శిక్షణను జివిఎంసి నందు నిర్వహించినందుకు మేయర్ కు, కమిషనర్ కు ధన్యవాదములు తెలుపుతూ, విపత్తులపై మరిన్ని శిక్షణా కార్యక్రమాలు త్వరలో నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ఈ జాతీయ శిక్షణా కార్యక్రమం నిర్వహించినందుకు ఎన్.ఐ.డి.ఎం. జి.ఎం.ఆర్.డి. అధిపతి సూర్యప్రకాష్, మేయర్, కమిషనర్ దుస్సాలువాతో సత్కరించి అభినందించారు. శిక్షణ పొందిన వారికి ఎన్.ఐ.డి.ఎం. జివిఎంసి తరుపున పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను మేయర్, కమిషనర్ అందించారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.డి.ఎం. ప్రతినిధి హరిహర కుమార్, పలు రాష్ట్రాల ప్రతినిధులు కందస్వామి, శ్రీధన్య సురేష్ (ఐ.ఎ.ఎస్), దేవేందర్ సింగ్ బహు, జివిఎంసి ఎస్అర్ యు ఎన్. శ్రీనివాస్ రాజ మౌళి, డి. రవి కుమార్, రీసోర్స్ పర్సన్ డాక్టర్ ఎంవివి మురళీ మోహన్, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, ఫైర్ సర్వీసు, ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్‌తో నైపుణ్యాల వృద్ధి

జి-ఎక్స్‌ప్లోర్ ఆవిష్కరణలో గీతం వైస్‌ఛాన్స్‌లర్

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులకు పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్ అత్యంత కీలకమని ముఖ్యంగా నైపుణ్యా లను పెంచుకోవడానికి సరైన అవకాశం అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు మరియు ఫెలోషిప్‌లు అందించే సంస్థలు, హ్యాక్‌థాన్‌లు తదితర వివరాలతో గీతం స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ క్లబ్ రూపొందించిన జి-ఎక్స్‌ప్లోర్ అనే వెబ్‌సైట్‌ను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసే వారికి ఉపాది అవకాశాలు పెరుగుతాయన్నారు.

అధ్యాపకుల మార్గదర్శకంలో ఇంటర్న్‌షిప్‌కు అనువైన సంస్థలను ఎంపిక చేసుకోవడం, నిజాయితీతో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం ద్వారా విద్యార్థులు గీతం ఖ్యాతిని పెంచాలని పిలుపునిచ్చారు. గీతం ఇన్నోవేషన్ అధికారి ఎన్.క్రిష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయత్నం అభినందనీయమని, ఇంజనీరింగ్‌తో పాటు సైన్స్, మేనేజ్‌మెంట్, ఆర్కిటెక్చర్, ఫార్మశీ, లా, నర్సింగ్ విభాగాలకు ఉపయోగపడే విధంగా వెబ్‌సైట్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. గీతం కెరీర్ గైడెన్స్ డిప్యూటీ డైరక్టర్ బి.వికాశ్ మాట్లాడుతూ స్టూడెంట్ ఇంటర్న్‌షిప్ క్లబ్‌లో 300 మంది విద్యార్థులు సభ్యులగా ఉన్నారని ఇప్పటికే 80 మంది వరకు విద్యార్థులు ప్రసిద్ధ సంస్థలలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు సాధించారని తెలిపారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల విద్యార్థులు సహితం జి-ఎక్స్‌ప్లోర్ వెబ్‌సైట్ ఉపకరిస్తుందన్నారు.

గీతం కెరీర్‌గైడెన్స్ సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలలో ఉద్యోగావకా శాలను పెంచడంతో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం, దేశ విదేశాలలో ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కల్పించడం అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించడం చేస్తున్నామన్నారు. స్టూడెంట్ క్లబ్ అధ్యక్షుడు డి.ధీరజ్, ఉపాధక్షురాలు బి.సిమ్రాన్‌కౌర్, టీమ్ హెడ్ పి.ప్రత్యూష వివరాలను తెలియజేసారు.

కార్యక్రమంలో జిసిజిసి డైరక్టర్ ఎ.శ్రీరామ్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ అనిల్, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఖాశీంబీ, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.సెవెన్త్‌లైన్ తదితరులు పాల్గొన్నారు.

కశ్మీరీ పండిట్‌పై ఉగ్రవాదుల దాడి, కాల్చివేత

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోతూనే ఉన్నారు. తాజాగా జమ్మూలోని బడ్గామ్ జిల్లాలో చదూరా గ్రామంలోని ఓ కశ్మీరీ పండిట్‌పై దాడికి పాల్పడ్డారు. అక్కడి తహసీల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తోన్న క్లర్క్‌పై దాడికి దిగిన ఉగ్రవాదులు.. పాయింట్ బ్లాక్ రేంజ్‌లోనే గురిపెట్టి కాల్చివేశారు. తీవ్రగాయాలపాలైన అతన్ని ఆస్పత్రికి తరలించినప్పటికీ తీవ్ర గాయాలతో ప్రాణాలు వదిలాడు. ఈ దాడి ఘటనను కశ్మీర్ జోన్ పోలీసులు ధ్రువీకరించారు. 'బడ్గామ్ జిల్లాలోని తహసీల్ కార్యాలయంలో రాహుల్ భట్ విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఇద్దరు ఉగ్రవాదులు తహసీల్దార్ కార్యాలయంలోకి చొరబడ్డారు. అనంతరం రాహుల్ భట్‌ను పాయింట్ బ్లాక్ రేంజ్‌లో గురిపెట్టి కాల్చారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com